గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జనవరి 23 (నమస్తే తెలంగాణ): జిల్లాలో గణతంత్ర వేడుకల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గణతంత్ర వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమితో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఆయన సమీక్షించారు. అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఎంపీడీవో, తహసీల్దార్‌దేనని చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో జాతీయ పతాకం ఎగురవేసేలా, ర్యాలీలు నిర్వహించేలా చూడాలని డీఈవోను ఆదేశించారు. జిల్లాలో అత్యుత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు 24లోగా కలెక్టరేట్ పరిపాలనాధికారికి సమర్పించాలన్నారు. ఈ నెల 26న కొత్త చెరువు బండ్‌పార్క్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిరుధాన్యాల ప్రాధాన్యత తెలిపేలా మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయాలన్నారు.

మినీ స్టేడియం కేంద్ర బిందువు కావాలి

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌నగర్ మినీస్టేడియం క్రీడా నైపుణ్యాల పెంపుదలకు కేంద్ర బిందువుగా కావాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. మంగళవారం మినీ స్టేడియం నిర్వహణ, క్రీడాకారుల్లో నైపుణ్యాభివృద్ధికి చేపట్టాల్సిన శిక్షణ కార్యక్రమాలు, టోర్నమెంట్ల నిర్వహణపై కలెక్టరేట్‌లోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మినీ స్టేడియంలో ప్రభుత్వ క్రీడా, ఇతర కార్యక్రమాలతోపాటు ప్రైవేట్‌పర్సన్స్, ప్రైవేట్ విద్యా సంస్థలు నిర్వహించే క్రీడా టోర్నమెంట్, వెల్‌కం, ఫేర్‌వెల్ పార్టీలు సాంస్కృతిక, ఇతర కార్యక్రమాలు నిర్వహణకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఫిబ్రవరిలో రాజన్న వాలీబాల్ చాంపియన్ షిప్ పేరుతో జిల్లాస్థాయిలో టోర్నమెంట్ నిర్వహించాలన్నారు. నెహ్రూపార్క్‌లోని స్విమ్మింగ్‌పూల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. సమావేశంలో ఎస్పీ అఖిల్‌మహాజన్, అదనపు కలెక్టర్ పూజారిగౌతమి, జిల్లా క్రీడాశాఖ అధికారి రాందాస్, జిల్లా పంచాయితీరాజ్ ఇంజినీరు సూర్యప్రకాశ్, డీఈవో రమేశ్‌కుమార్, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, తదితరులు ఉన్నారు.

25న జాతీయ ఓటర దినోత్సవం

ఓటు ప్రాధాన్యత తెలిసేలా ఈ నెల 25న జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 'నథింగ్ లైక్ ఓటింగ్', 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' నినాదాలతో ప్రతి ఓటరు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా నమోదైన ఓటర్లకు ఏపిక్ కార్డులు అందజేసేలా సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పర్యటన

రుద్రంగి, జనవరి 23: రుద్రంగి మండలం రూప్లానాయక్‌తండా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి తెలిపారు. రూప్లాతండాలో రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే ప్రారంభిస్తారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గంభీరావుపేట: వేడుకల్లో పాల్గొన్న సెస్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ

వేములవాడ: నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చందుర్తి: నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు , విద్యార్థులు

ఆదర్శం.. సుభాష్ చంద్రబోస్

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

జిల్లా కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. రాపల్లి శ్రీధర్, శ్రీనివాస్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంభీరావుపేట మండ ల కేంద్రంలోని నేతాజీ విగ్రహానికి సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, ఉప సర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, వార్డు సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇల్లంతకుంట మండలం రేపాకలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ గుర్రం భూపతిరెడ్డి, పండుగ శంకర్, రాజయ్య, తదితరులు ఉ న్నారు. జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లోని నేతాజీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూ డూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, నాయకుడు యెల్లె లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. చందుర్తిలోని ప్రాథమిక పాఠశాల, మల్యాలలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పించారు.

> స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నేతాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ మహనీయుడు సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.
>
> – వేములవాడ/గంభీరావుపేట/ఇల్లంతకుంట/సిరిసిల్ల టౌన్/చందుర్తి, జనవరి 23

సిరిసిల్లటౌన్ : పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

ఆలయంలో చోరీ...

ఎల్లారెడ్డిపేట, జనవరి 23: వెంకటాపూర్ సాయిబాబా ఆలయంలో చోరీ జరిగిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. మంగళవారం గుడి తాళం పగులగొట్టి గుడిలోకి ప్రవేశించి హుండీలో రూ.10 వేలు సాయిబాబా ఇత్తడి విగ్రహం, ఇత్తడి ఆవు దూడ విగ్రహం చోరీ చేసినట్లు గ్రామస్థులు గుర్తించారు. గుడి వాచ్‌మన్ మరాఠి స్వామి ఠాణాలో ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఒకరికి గాయాలు

వేములవాడ రూరల్, జనవరి 23: మున్సిపల్ పరిధిలోని నాంపెల్లికి చెం దిన ప్రశాంత్ ద్విచక్ర వాహనంపై వేములవాడకు బయలుదేరాడు. ఈ క్రమంలో వేములవాడ రూరల్ మండ లం ఫాజుల్‌నగర్ శివారులో లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ఆయనను వేములవాడ ఏరి యా దవాఖానకు తీసుకెళ్లారు.

రైల్వేలైన్‌లో భూములు పోయినయ్

సిరిసిల్ల రూరల్, జనవరి 23: మా గ్రామంలో మౌలిక వసతులు ఉన్న స్థలాలు రైల్వే లైన్‌లో కొల్పోయినం.. అందుకుగానూ మరో చోట స్థలం కేటాయించాలంటూ తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామస్తులు మంగళవారం తహసీల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో శ్మశానవాటిక, కంపోస్ట్ షెడ్డు, హరితహారం మొక్కల పెంపుదల కోసం గతంలోనే అప్పటి ప్రభుత్వం స్థలాలు కేటాయించిందన్నారు. ప్రస్తుతం ఈ స్థలంలో రైల్వేలైన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ విషయంపై గతేడాది ఆగస్టు 28న కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, సెప్టెంబర్ 13న ఆర్డీవో, తహసీల్దార్‌కు స్థలాలు కేటాయించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ మేరకు గ్రామ పంచాయతీలో సైతం తీర్మానం చేశారన్నారు. తహసీల్దార్‌ను కలిసి చాలాసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా సర్వే చేసి, స్థలాలు కేటాయించాలని డిమాం డ్ చేశారు. ఇక్కడ మల్లయ్య, కనకయ్య, మల్లేశం, విజయ్, కుషల్, రామచంద్రం ఉన్నారు.



తహసీల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న లక్ష్మీపూర్ గ్రామస్తులు

రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు

తెలంగాణ చౌక్, జనవరి 23: సిరిసిల్ల పట్టణంలోని రెండో బైపాస్‌లోని (సిరిసిల్ల–వెంకటాపూర్) బోనాల సమీపంలో మంగళవారం రెం డు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని అనంతనగర్‌కు చెందిన కల్లెపల్లి మల్లేశం వ్యక్తిగత పని ముగించుకొని ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో బోనాల సమీపంలో పెద్దూరులోని డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన బద్దికంటి విజయ్, ఎలగొండ అభిలాష్ బైక్‌పై ఎదురెదురుగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వీరిని జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించగా, పరిస్థితి తీవ్రంగా ఉండడంతో కరీంనగర్‌కు తీసుకెళ్లారు.

నేడు వారియర్స్ మీటింగ్

చందుర్తి, జనవరి 23: సోషల్ మీడియా వారియర్స్ కరీంనగర్ పార్లమెంటరీ సమావేశాన్ని ఈ నెల 24న నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యకల ఎల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10గంటలకు కరీంనగర్ శివారులోని రేకుర్తిలో గల రాజశ్రీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని సోషల్ మీడియా వారియర్స్ సకాలంలో హాజరుకావాలని కోరారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

కోనరావుపేట, జనవరి 23: ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ సేవలపై యూనియన్ బ్యాంక్ వేములవాడ శాఖ ఆధ్వర్యంలో మంగళ్లపల్లిలో అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి అవగాహన కల్పించారు. రైతులకు రాయితీపై రుణాలు అందించడంతోపాటు నగదు రహిత లావాదేవీలపై వివరించారు. ఇక్కడ ఉప సర్పంచ్ శరత్, ఫీల్డ్ అధికారి మారుతి, బ్యాంక్ మిత్ర లత, తదితరులు ఉన్నారు.

కర సేవకుడికి సన్మానం

ఇల్లంతకుంట, జనవరి 23: అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేతలో కర సేవకుడిగా పాల్గొన్న రేపాక గ్రామానికి చెందిన వెగ్గళం రాధాకృష్ణను మండల నాయకులు మంగళవారం శాలువా కప్పి సన్మానించారు. అయోధ్య రామ మందిర నిర్మాణంలో రాధాకృష్ణ పాల్గొనడం మండలానికే గర్వంగా ఉందని పలువురు కొనియాడారు.

నేరెళ్లలో ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల రూరల్, జనవరి 23: తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లోని పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరంలో రక్త పరీక్షలు చేసి, అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ సర్పంచ్ బొబ్బల మంజుల, మల్లేశం, మెడికల్ ఆఫీసర్ రేణుక, సెక్రటరీ రాజు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పెద్ద బాలశిక్ష పుస్తకాల వితరణ

సిరిసిల్ల రూరల్, జనవరి 23: సారంపల్లిలోని పాఠశాలలో ఆర్క మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంకారపు శ్రీహరి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీనివాస్ విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆర్క మిత్ర ఫౌండేషన్ సభ్యులకు హెచ్ఎం ఎల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ నసీరుద్దీన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి

తెలంగాణ చౌక్, జనవరి 23: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేపీ సింగ్ పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు నిర్వహించిన పోటీల్లో జిల్లా వ్యాప్తంగా వంద మంది విద్యార్థులు పాల్గొనగా ఐదుగురికి బహుమతులు ప్రదానం చేశారు.

బియ్యం వితరణ

సిరిసిల్ల రూరల్, జనవరి 23: తంగళ్లపల్లిలోని నాలుగు కుటుంబాలకు మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత కోడి అంతయ్య మంగళవారం బియ్యం వితరణ చేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలను పరామర్శించి, రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, MANGALARAPU MADHURI, W/O. KARUNAKAR MANGALARAPU H.No. 8-1-96, Gandhinagar, Sircilla Town, Rajanna Sircilla Dist, TS, my Name changed as ADEPU MADHURI W/O KARUNAKAR MANGALARAPU. NTK-317638

CHANGE OF NAME

★I, AMEENA SULTHANA, D/o. Mohammed Sirajuddin, R/o. 3-6-580/A, Subash Nagar, Karimnagar, T.S. Changed My Name as AMENA SULTANA, W/o. Mohammed Hameed Pasha. NT-319343

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

క్రీడలతోనూ ఉజ్వల భవిష్యత్

గండిలచ్చపేటలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

సింగిల్‌విండో చైర్మన్ దేవదాస్‌గౌడ్

సిరిసిల్ల రూరల్, జనవరి 23: క్రీడలతోనూ యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటలో సింగిల్‌విండో డైరెక్టర్ బండి దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత కోడి అంతయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీరటి బాబు, బల్లెపు సిద్దన్న, ఆత్మకూరి చంటియాదవ్, గోగు మల్లేశం యాదవ్, తదితరులు ఉన్నారు.

అలరించిన చిన్నారుల ప్రదర్శనలు

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శ్రీరాముడు, సీత, రావణుడి వేషధారణలో విద్యార్థులు

వేములవాడ, జనవరి 23: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా పట్టణంలోనిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. జై శ్రీరాం.. శ్రీరామ జయ రామ జయజయ రామ.. అంటూ చిన్నారులు నినదించారు. సుమారు 200 మంది విద్యార్థులు రామలక్ష్మణ, సీతా, హనుమాన్ వేషధారణతో ఆకట్టున్నారు. ఇక్కడ కరస్పాడెంట్ శ్రీసన్నిధి వెంకటకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

బాలసాహితీవేత్తకు సన్మానం

బాలసాహితీవేత్త కందేపి రాణీప్రసాద్‌ను సన్మానిస్తున్న సంఘం బాధ్యులు

తెలంగాణ చౌక్, జనవరి 23: బాలసాహితీవేత్త కందేపి రాణీప్రసాద్‌ను మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. బాలసాహిత్యం ద్వారా ఆమె అందించిన ఎన్నో రచనలకు గానూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించడంపై సంఘం బాధ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఏ రవి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జిందం అశోక్, గణేశ్, వంశీ, బాలసాహితీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్, దేవానందం, తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

సిరిసిల్ల రూరల్, జనవరి 23: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శుభోదయ పాఠశాలలో మంగళవారం రోడ్డు భద్ర త, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కిశోర్ చంద్రాశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత చర్యలపై వివరించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఇక్కడ కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, సిబ్బంది మమత, సుజాత, సుమలత, అని ల్, అజయ్ కుమార్, తిరుమల, కళావతి తదితరులు ఉన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

గంభీరావుపేట, జనవరి 23: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు మంగళవారం ఆ యా పాఠశాలల ఉపాధ్యాయులు రూ.20వేల విలువైన మైక్‌సెట్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారికి హెచ్ఎం శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఇక్కడ దాతలు, హెచ్ఎంలు గంగారాం, శ్రీనివాస్, రవీందర్, ఉపాధ్యాయులు రమ, మల్లికార్జున్, శ్రీకాంత్‌రెడ్డి, రాజయ్య, శివకుమారస్వామి, కిషన్, ఉన్నారు.

'శింగిరెడ్డి'కి సాహితీ పురస్కారం

జాతీయ సాహితీ పురస్కారం అందుకుంటున్న శింగిరెడ్డి రాజిరెడ్డి

బోయినపల్లి, జనవరి23: రామన్నపేట గ్రామానికి చెందిన శింగిరెడ్డి రాజిరెడ్డి గిడుగు జాతీయ సాహితీ పురస్కారం అందుకున్నారు. గిడుగు రామమూర్తి పంతులు వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్య హాల్‌లో సోమవారం కవి సమ్మేళనం నిర్వహించగా, రాజిరెడ్డి హాజరయ్యారు. తర్వాత ఆయన ప్రముఖుల చేతులమీదుగా గిడుగు జాతీయ సాహితీ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డిని జిల్లా సాహితీ సమితి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జనపాల శంకరయ్య, వెంగళ లక్ష్మణ్, జిల్లాలోని ప్రముఖ కవులు, సాహితీవేత్తలు, తదితరులు అభినందించారు.

ప్రవాల సంఖ్య పెంచాలి

సుందరయ్యనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల టౌన్, జనవరి 23: ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ ప్రభుత్వ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. డెంగీ, చికున్‌గున్యా, మలేరియా జ్వరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ప్రైవేట్ దవాఖానల్లో నమోదు అవుతున్న ప్రసవాల సంఖ్య వివరాలను సేకరించారు. మిషన్–80లో భాగంగా ప్రభుత్వ దవఖానల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్యులు, సిబ్బంది ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఇక్కడ డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

రైతు కుటుంబానికి చేయూత

రైతు మల్లేశంకు చెక్కు అందజేస్తున్న సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు

చందుర్తి జనవరి 23: నర్సింగాపూర్‌లో చింతకుంట మల్లేశానికి చెందిన పశువు ఇటీవల కరెంట్‌షాక్‌తో మృతి చెందింది. ఈ క్రమంలో సెస్ నుంచి మంజూరైన రూ.40 వేల విలువైన ఆర్థిక సాయం చెక్కును బాధిత రైతుకు మంగళవారం సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అందించారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య రమేశ్, సర్పంచ్ రాపల్లి గంగాధర్, నాయకుడు మరాఠి మల్లిక్, సెస్ ప్రతినిధులు బండి శ్రావణ్, దశరథం, నరేశ్, నాయకుడు బత్తుల కమలాకర్ ఉన్నారు.

వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ బద్దిపోచమ్మకు మంగళవారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ పురవీధులగుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. దాదాపు మూడు గంటలపాటు క్యూలో నిలబడి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి కల్లు పోసి.. సారెపెట్టి బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అనుబంధ దేవాలయాల పర్యవేక్షకుడు హరిహరనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

- వేములవాడ టౌన్, జవవరి 23

బద్ధి పోచమ్మకు ఘనంగా బోనాలు

అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలో భక్తులు